శిథిలావస్థలో భవనాలు


శిథిలావస్థలో పీహెచ్‌సీ భవనం పైకప్పు


పెచ్చులూడుతున్న సెస్ కార్యాలయం లోపలి గది

- చిన్నపాటి వర్షానికే ఉరుస్తున్న ప్రభుత్వ కార్యాలయాలు
- విధులు నిర్వహించేందుకు ఇబ్బంది పడుతున్న సిబ్బంది
- మరమ్మతులు చేపట్టని అధికారులు

చందుర్తి: చిన్నపాటి వర్షానికే ప్రభుత్వ కార్యాలయాలు తడిసి ముద్దవుతున్నాయి. మండలంలోని కొన్ని కార్యాలయాల్లో వర్షాలకు స్లాబ్ తడిసి పైపెచ్చులూడి పడుతున్నాయి. దీంతో కార్యాలయాల్లో విధులు నిర్వర్తించేందుకు ఇబ్బంది పడుతున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు.

పైపైనే మెరుగులు..

చందుర్తి మండలపరిషత్ కార్యాలయానికి దశాబ్ది ఉత్సవాల్లో కార్యాలయ భవనానికి ప్రవేశద్వారంలో అధికారులు రంగులు వేయించి గతేడాది మమ అనిపించారు. కానీ వర్షం పడితే కార్యాలయం ఉరుస్తోంది. చిన్నపాటి వర్షానికే కార్యాలయంలో కంప్యూటర్లు, ఫైళ్లు తడవకుండా నానా తంటాలు పడుతున్నారు. కార్యాలయంలోని కంప్యూటర్ గది ఉరుస్తుండడంతో బకెట్‌పెట్టి నీటి పారబోస్తున్నారు.

ఊడిపడుతున్న పైపెచ్చులు..

మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. దీంతో నూతన భవన నిర్మాణానికి భూమిపూజ చేసి 20 నెలలు గడిచినా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనుల్లో తీవ్ర జాప్యం అవుతోంది. ఇప్పటివరకు పనులు పిల్లర్ల దశలో ఉండడంతో వైద్యసిబ్బంది అసహనం వ్యక్తం చేస్తున్నా రు. ఆరోగ్య కేంద్రంలోని గదుల్లో సిమెంట్ పె చ్చులూడి పడుతున్నాయి. దీంతో సిబ్బంది ఆవరణలో వైద్యసేవలందించే దుస్థితి. ఆరోగ్యకేంద్రానికి వచ్చే రోగుల పై పెచ్చులూడి పైనపడితే ఎక్కడ గాయపడుతారోనని వెంటనే పరీక్షలుచేసి ఇళ్లకు పంపిస్తున్నారు.

సెస్ కార్యాలయంలోనూ అదే దుస్థితి..

సెస్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు, సెస్ విలేజీ వర్కర్లు కార్యాలయం ఎదుట ఉన్న రేకులషెడ్డు కిందే కూర్చుంటున్నారు. కార్యాలయంలో కూర్చుంటే స్లాబ్ పెచ్చులూడి పైన పడుతున్నాయి. కార్యాలయం గోడలతో పాటు గదుల్లో వర్షంకురిస్తే ఉరుస్తుందని సిబ్బంది వాపోతున్నారు. 30 ఏళ్ల కిత్రం నిర్మించిన కార్యాలయ భవనం కావడంతో భవనం శిథిలావస్థకు చేరుకుంది. ఎక్కడపడితే అక్కడే స్లాబ్ పెచ్చులూడి పోయి ఇనుప చువ్వలు దర్శనమిస్తున్నాయి.

త్వరగా పూర్తి చేయాలి



నాలుగేళ్లగా ప్రాథమిక ఆరోగ్యకేంద్ర భవనం శిథిలావస్థకు చేరుకుంది. తరుచూ స్లాబ్ పై కప్ప పెచ్చులూడి కిందపడుతుండగా వర్షం పడితే ఆస్పత్రి గదులన్నీ ఉరుస్తున్నాయి. తడిసిన గోడలతో అప్పుడప్పుడు విద్యుత్ షాక్ కూడా వస్తుంది. ఆరోగ్య కేంద్ర నూతన భవనాన్ని త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకువస్తే ఇబ్బందులు తొలగుతాయి. – మ్యాకల గణేశ్, మాజీ ఎంపీటీసీ, జోగాపూర్

ఇబ్బంది పడుతున్నాం



మండల పరిషత్ కార్యాలయాన్ని నిర్మించి 30 ఏళ్లు గడుస్తుంది. అప్పటి నుంచి మరమ్మతులు చేపట్టలేదు. దీంతో కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది. వర్షం పడితే గదుల్లో ఉరుస్తోంది. కార్యాలయంలోని ఫైళ్లు తడవకుండా కాపాడుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. విధులు నిర్వర్తించేందుకు ఇబ్బంది పడుతున్నాం. – రాజయ్య, ఏపీవో, చందుర్తి

‘రేషన్ డీలర్ల నియామకంలో ఆరోపణలు సరికాదు’


తంగళ్లపల్లి: మాట్లాడుతున్న ప్రవీణ్ జే టోని


ముస్తాబాద్: మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

తంగళ్లపల్లి: జిల్లాలో చేపట్టిన రేషన్ డీలర్ల ఫలితాలు వెలువడక ముందే బీఆర్‌ఎస్ నాయకులు అనవసర ఆరోపణలు చేయడం సరికాదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డిపై అవాకులు చెవాకులు పేలితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో సర్పంచులు, నాయకులు చేసిన అవినీతి చిట్టాను కోర్టులో నిలదీస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, మాజీ ఎంపీటీసీ భైరినేని రాము, చుక్క రాజశేఖర్, శ్రీకాంత్ గౌడ్, మునిగెల రాజు, ఎగుర్ల ప్రశాంత్, మిరాల శ్రీనివాస్ యాదవ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: ప్రజలకు మంచి చేస్తుంటే ఓర్వలేని బీఆర్‌ఎస్ నాయకులు డీలర్ల నియామకంలో అవకతవకలు జరిగాయని గగ్గోలు పెట్టడం విడ్డూరంగా ఉందని ముస్తాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గజ్జెల రాజు అన్నారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లు ప్రజాధనాన్ని దోచుకున్న వారే ఇప్పుడు కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారన్నారు. రేషన్ డీలర్ల నియామకం పారదర్శకంగా జరుగుతుందని, తుది ఫలితాలు వెలువడకముందే అక్రమాలు జరిగాయని చెప్పడం ప్రజలు గ మనిస్తున్నారన్నారు. మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, ఎన్‌ఆర్‌ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్, మహేశ్‌రెడ్డి, బాల్‌రెడ్డి, నరేశ్, దేవేందర్, చంద్రమౌళి, హరిబాబు, బాబు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

వేములవాడఅర్బన్: భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి కడారి రాములు అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంక్షేమానికి ఉపయోగపడే లేబర్ కార్డు వ్యవస్థను ప్రైవేట్ పరం చేసి ఎల్ఐసీ లాంటి సంస్థలకు అప్పగించే ఆలోచన మానుకోవాలన్నారు. కార్యక్రమంలో గాజుల పోశెట్టి, క్రాంతి, లక్ష్మణ్, నర్సయ్య, ప్రవీణ్, గణేశ్ తదితరులున్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఏఎంసీ పాలకవర్గం


ఎమ్మెల్యే సత్యంను సన్మానిస్తున్న ఎల్లేశ్‌యాదవ్

బోయినపల్లి: బోయినపల్లి మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లుగా అవకాశం కల్పించినందుకుగాను ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సత్యంను మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ బోయిని ఎల్లేశ్‌యాదవ్ శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించారు. వైస్ చైర్మన్ వినోద్‌రెడ్డి, నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీంరెడ్డి మహేశ్‌రెడ్డి తదితరులున్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం


మాట్లాడుతున్న చల్మెడ లక్ష్మీ నర్సింహారావు

కోనరావుపేట: ప్రజా సంక్షేమమే బీఆర్‌ఎస్ లక్ష్యమని పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు అన్నారు. ఆదివారం మండలంలోని మల్కపేటలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకున్నా ప్రజా సంక్షేమం కోసం పోరాడుతామని, కార్యకర్తలందరికీ అండగా ఉంటామన్నారు. ఎన్నికలు ఏవేనా సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, ప్యాక్స్ చైర్మన్లు బండ నర్సయ్య, రామ్మోహన్ రావు, వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచ్ వంశీ కృష్ణారావు, మాజీ ఎంపీపీ రజిని, బీఆర్‌ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు చీటి సంధ్య, మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరామర్శ

వీర్నపల్లి: మండలంలోని సీతారాంనాయక్‌తండాకు చెందిన బానోతు లక్ష్మి ఇటీవల మృతిచెందింది. బాధిత కుటుంబాన్ని ఆదివారం ఎస్పీ (సీఐడీ కోర్టు మానిటరింగ్) రాం రెడ్డినాయక్ పరామర్శించారు. ఇక్కడ రావుజీ, సంతోష్, రమేశ్, సాయికిరణ్, వసంత్, రాజేందర్, దేవేందర్ తదితరులున్నారు.

నాటకముందే ఎండిపోయాయి..



బోయినపల్లి: బోయినపల్లి నుంచి వేములవాడ వెళ్లే బీటీరోడ్డులోని స్థానిక కేజీబీవీ పాఠశాల పరిసరాల్లో నాటకముందే మొక్కలు ఇలా పలు చోట్ల ఎండిపోతున్నాయి. నాటేందుకు తెచ్చిన మొక్కలు రోడ్డుపక్కన ఉంచారు. అనంతరం మొక్కలు నాటడం మర్చిపోయారు. దీంతో నాటకముందే నిర్లక్ష్యంగా వదిలేయడంతో అవి ఎండిపోయాయి.

క్లుప్తంగా

బీజేపీ సభ్యత్వ నమోదు



సిరిసిల్లటౌన్: బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం ఆపార్టీ రాష్ట్ర నాయకుడు అన్నల్‌దాస్ వేణు ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. కార్మికవాడల్లో ఇంటింటా తిరిగి అభిమానులను పార్టీలో చేర్పించారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం హరీశ్, సురేశ్, సుమంత్, సాగర్, వేణు, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

గూడెంలో..


సభ్యత్వ నమోదు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌రావు

ముస్తాబాద్: బీజేపీతోనే దేశంలో సుస్థిర పాలన, అభివృద్ధి సంక్షేమ పథకాలు సాధ్యమవుతాయని మాజీ వైస్ ఎంపీపీ చిట్నేని శ్రీనివాస్‌రావు అన్నారు. మండలంలోని గూడెం గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదును ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ప్రధాని మోడీ హయాంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా బీజేపీ సభ్యత్వాన్ని తీసుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బెదుర ప్రశాంత్, పరకాల రాజు, దుంపలపల్లి అజయ్, నరేశ్, కుంట రవి, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు గునుకుల దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. మండలకేంద్రంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఆన్‌లైన్ ద్వారా సభ్యత్వాలను నమోదు చేశారు. కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి తిరుపతి, ఎస్టీ మోర్చా జిల్లా కార్యదర్శి రమేశ్, నాయకులు వినోద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా నియామకాలు చేపట్టాలి

ముస్తాబాద్: జిల్లాలోని మైనార్టీ గురుకుల విద్యాలయాల్లో ఉపాధ్యాయుల నియామకాలను పారదర్శకంగా చేపట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రాకేశ్, నిరుద్యోగులు విజ్ఞప్తి చేస్తున్నారు. జిల్లా మైనార్టీ వేల్ఫేర్ అధికారి ఉద్యోగ విరమణ చేసినా గత ప్రభుత్వ పలుకుబడితో ఇక్కడే పనిచేస్తున్నాడన్నారు. రెండు గురుకుల విద్యాలయాల్లో ఉన్న పోస్టుల నియామకాల్లో అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. సిరిసిల్ల జిల్లాలో డీఎండబ్ల్యూవో అక్రమాలకు పాల్పడుతూ కొన్ని పోస్టులను నోటిఫికేషన్‌లో పేర్కొనలేదని ఆరోపించారు. జిల్లా ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టిస్తూ, నిరుద్యోగులకు ఇబ్బందులు సృష్టిస్తున్న రిటైర్డు డీఎండబ్ల్యూవోపై కలెక్టర్ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కొందరు ఉపాధ్యాయులను డెమోకు పిలవకుండా అడ్డు పడుతున్నాడని పేర్కొన్నారు.

తంగళ్లపల్లి ఎస్సైగా రాంమోహన్


బాధ్యతలు స్వీకరిస్తున్న రాంమోహన్

తంగళ్లపల్లి: మండల నూతన ఎస్సైగా బి.రాంమోహన్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఎస్సైగా పనిచేసిన డి.సుధాకర్ సిరిసిల్ల సీసీఎస్ ఎస్సైగా బదిలీకాగా రాంమోహన్ గంభీరావుపేట నుంచి తంగళ్లపల్లికి రాంమోహన్ బదిలీపై వచ్చారు. కాగా కొత్త ఎస్సైని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్చం అందజేశారు.

అధ్యక్షురాలిగా ఎల్లవ్వ



వీర్నపల్లి: మండలంలోని మద్దిమల్లలో నూతన మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలను ఆదివారం ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షురాలిగా గాడిచర్ల ఎల్లవ్వ, ఉపాధ్యక్షురాలిగా ఎర్రవేని అరుణ, కార్యదర్శిగా కోతి సత్తవ్వ, డైరెక్టర్లుగా బాలలక్ష్మి, జజ్జర మౌనిక, కనుకవ్వ, ఎర్రవేని చందన, కోతి లచ్చవ్వ, ఎర్రవేని లహరికను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సన్మానం

తంగళ్లపల్లి: మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన జ్యోతిష్యుడు రామోజీ వేణుగోపాలాచారిని ఆదివారం అరుణాచలంలో జరిగిన అంతర్జాతీయ జ్యోతిష్యుల పూజారుల కాన్ఫరెన్స్‌లో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఆస్ట్రో గురుస్వామి నరసింహ బంకర్, ఆస్ట్రో చైర్మన్ డాక్టర జె.విశ్వనాథన్, తెలంగాణ రాష్ట్ర పౌరోహిత సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కారంపాడి కృష్ణమూర్తి చార్యులు పాల్గొన్నారు.



చందుర్తి: చందుర్తి మండలంలోని రామన్నపేట గ్రామ పంచాయతీ వీధిలో మురుగునీరంతా రోడ్డుపైనే ప్రవహిస్తోంది. రోడ్డుకిరువైపులా ఇళ్లు ఉన్న వారందరూ ఎత్తుగా మొరం పోయించడంతో ఖాళీ స్థలాల నుంచి బయటకు పోయే నీరుకు అడ్డుగా మొరం కుప్పలు ఉన్నాయి. నీరు రోడ్డుపై పారడంతో పాదచారులు నడిచి వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అడ్డుగా పోసిన మొరం కుప్పలు తొలగించాలి.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి రామన్నపేట, ఫోన్ నెం: 9908233109

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440243048, 9705346626

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

రుద్రంగి: మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలకేంద్రంలోని ఇందిరా చౌక్ ఆవరణలో కుక్కలు అడ్డుగా రావడంతో బైక్ అదుపుతప్పి కథలాపూర్ మండలం కలికోట గ్రామానికి చెందిన దేవరాజం, లలిత అనే మహిళకు తీవ్రగాయాలయ్యాయి. వీరు చందుర్తి మండలం మల్యాల గ్రామం నుంచి కలికోటకు వెళ్తుండగా ప్రమాదం జరిగింది. స్థానికులు చికిత్స నిమిత్తం వీరిని 108 అంబులెన్సులో వేములవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

తంగళ్లపల్లిలో మరో వ్యక్తికి..


గాయపడిన నరేశ్

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని మానేరు బ్రిడ్జి వద్ద తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రగాయాలయ్యాయి. సిరిసిల్ల నుంచి తంగళ్లపల్లి వైపు ఓవ్యక్తి ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. తంగళ్లపల్లి నుంచి సిరిసిల్ల వైపు వెళ్తున్న ఆటో, ద్విచక్ర వాహనం మానేరు బ్రిడ్జి వద్ద తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటోడ్రైవర్ నరేశ్‌కు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం నరేశ్‌ను 108 సిబ్బంది సిరిసిల్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం


విరాళాలు అందజేస్తున్న దాతలు

కోనరావుపేట: మండలంలోని కొలనూర్‌లో పునఃనిర్మిస్తున్న పోచమ్మ ఆలయానికి పలువురు తమ వంతు విరాళం అందించారు. గ్రామంలో ఇదివరకు ఉన్న ఆలయం శిథిలావస్థకు చేరడంతో నూతన ఆలయాన్ని నిర్మిస్తున్నారు. గ్రామానికి చెందిన వీర బోయిన తిరుపతి యాదవ్ రూ. 21,116, వీరితో పాటు తాళ్లపెల్లి విజయ్ రూ.11,116, ట్రాక్టర్ యూనియన్ సంఘం రూ.15వేలు, జవ్వాజి శ్రీనివాస్‌గౌడ్ రూ.1,016, వెంగళ నాగరాజు రూ.వెయ్యి చొప్పున అందజేశారు. ఈ మేరకు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి సన్నిధి ఆదివారం భక్తుల సందడి కనిపించింది. సాయంత్రం 5 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	01	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	12	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	01	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	03	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	13	560
నందీశ్వర సూట్స్	01	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	10	448
పార్వతీపురం స్పెషల్	0	672
పార్వతీపురం సాధారణ	0	336

– వేములవాడ

‘మహ్మద్ ప్రవక్త జీవితం అనుసరణీయం’

వేములవాడ: మహ్మద్ ప్రవక్త జీవితం అనుసరణీయమని, మజ్లిస్ తహఫుజ్ ఖత్మే నబువత్ రిలీజియస్ ట్రస్ట్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముఫ్తి మహమ్మద్ ఫియాస్ మొయుద్దీన్ అన్నారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ఆదివారం పట్టణంలోని ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాల ఎదుట మజీద్‌లో మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రపై ఆధ్యాత్మిక సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ముఫ్తి ఫియాస్ మాట్లాడారు. ఆయన జీవిత చరిత్రను అన్ని మతాలు, కులాల, వర్గాలవారికి తెలవాలనే ఉద్దేశంతో ఆధ్యాత్మిక సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మదర్సా తాలిముల్ ఖురాన్ ప్రిన్సిపాల్ మౌలాన ఆసిమ్ హుస్సామి, పెద్దపల్లి పట్టణ ఇస్లామియా ధార్మిక పండితులు మౌలాన లయిఖుల్లా, ముఫ్తి ఇంతియాజ్ అసాధి, ముఫ్తి షఫీ, మజ్లిస్ తహఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ కార్యకర్తలు, వేములవాడ ముస్లిం కమిటీ అధ్యక్షుడు అక్రమ్, క్యాషియర్ ముషాహిద్, ఫహద్, పాషా తదితరులు ఉన్నారు.

చికిత్స పొందుతూ మృతి


పర్శరాములు (ఫైల్)

ముస్తాబాద్: తెలంగాణ ఉద్యమకారుడు టీజేఏసీ ముస్తాబాద్ మండల కన్వీనర్, రిటైర్డ్ ఎంఈవో బత్తిని పర్శరాములు అనా రోగ్యంతో ఆదివారం రాత్రి మృతిచెందారు. మండలంలోని పో తుగల్‌కు చెందిన పర్శరాములు కొన్నేళ్లుగా అ నారోగ్యంతో బాధపడుతున్నాడు. సిద్దిపేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ప్రభుత్వ ఉపాధ్యాయునిగా, ఎంఈవోగా ముస్తాబాద్, గంభీరావుపేట మండలాల్లో పర్శరా ములు పనిచేశారు. పర్శరాములు మృతిపై కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు సంతాపం తె లిపారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు వి.చంద్రం, శ్రీనివాస్‌గౌడ్, హన్మంత్‌రెడ్డి తదితరులు సంతాపం ప్రకటించారు. మృతుడికి భార్య బత్తిని న ర్సవ్వ, ముగ్గురు కూతుళ్లు శ్రీలత, శ్రీవిద్య, శ్రీవాణి ఉన్నారు. కుమారుడు శ్రీధర్ ఐదేళ్ల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు.

నాన్న వెంటే నేను



వేములవాడ: బతుకుదెరువు కోసం గల్లీగల్లీ తిరుగుతూ ఖాళీ బాటిళ్లు, ప్లాస్టిక్ సామగ్రి ఏరుకునే తండ్రి తన కొడుకును వెంట తీసుకెళ్లడం కనిపించింది. ఊరంతా తిరిగి అలసిపోయిన తండ్రి తన కొడుకును బండిలో కూర్చోబెట్టి నీడ సేదతీరుతుండడం వేములవాడలోని సాయినగర్‌లో ఆదివారం కనిపించింది.

వ్యక్తిపై కేసు

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి వద్ద తాదూరి రాజేశం అనే వ్యక్తి కరీంనగర్ డిపోలో ఆర్టీసీ బస్సు డ్రైవర్‌ను అసభ్యపదజాలంతో దూషించినందుకు గాను అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. బస్సు డ్రైవర్ విధులకు ఆటంకం కలిగించడంతో కేసు నమోదు చేశామని ఎస్సై పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వీర్నపల్లి: మండలంలోని పలుగ్రామాల్లో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని మండల సెస్ ఏఈ రమేశ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలకేంద్రంలోని 33/11కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మద్దిమల్ల, వీర్నపల్లి, బంజేరు, బాబాయి చెరువు తండా, భూక్య తండా, బావుసింగ్ నాయక్ తండాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు సెస్ ఏఈ పేర్కొన్నారు. ఇందుకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రయాణికుడికి బ్యాగు అప్పగింత

వేములవాడఅర్బన్: సిరిసిల్లకు చెందిన ప్రయాణికుడు వేములవాడ నుంచి జేబీఎస్ ఎస్ వెళ్లేందుకు బస్సు ఎక్కాడు. జేబీఎస్‌లో బ్యాగు బస్సులోనే మరిచిపోగా ఆర్టీసీ డిపో మేనేజర్‌కు సమాచారం ఇచ్చాడు. దీంతో బస్సు డ్రైవర్‌కు తెలియజేయగా డ్రైవర్ బ్యాగును భద్రపరిచి వేములవాడ బస్టాండ్‌కు వచ్చిన తర్వాత తన స్నేహితుడికి బ్యాగును అందించినట్లు తెలిపారు.